





# కరపత్రం

SINCE 2014


ఆదివారం జూలై 27 2025 | సంపుటి :0 | సంచిక :282 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


»2021 సెప్టెంబరులో నిర్వహించిన సర్వేలో 70% మద్దతు పొందారు.

»2022లో 71% ఆమోదంతో మొదటి స్థానంలో నిలిచారు.

»2022లో ఏప్రిల్, సెప్టెంబర్, డిసెంబర్ నెలల్లో నిర్వహించిన సర్వేల్లో 76% మద్దతు లభించింది.

»2024 ఫిబ్రవరిలో 78% ఆమోదంతో మరోసారి అగ్రస్థానానికి చేరుకున్నారు.

»ఈ ఏడాది జులై 4-10 మధ్య నిర్వహించిన సర్వేలో 75% మద్దతుతో మొదటి స్థానంలో నిలిచారు.

»ఈ సర్వేలో దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే-మ్యుంగ్ 57%తో రెండో స్థానంలో, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 44%తో ఎనిమిదో స్థానంలో నిలిచారు.


వివరాలు 2 లో..




## జైపాల్ రెడ్డి లేకుంటే తెలంగాణ వచ్చేది కాదు
## ఆయన సహకారం ఎప్పటికీ మరువలేం

హైదరాబాద్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో దివంగత నేత జైపాల్ రెడ్డి పాత్ర ఎన్నటికీ మరువలేనిదని, ఆయన సహకారం లేకుంటే ప్రృతేక రాష్ట్రం వచ్చేది కాదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆయన సమయస్ఫూర్తి ఎంతో పనికొచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జైపాల్ రెడ్డి ఎంతో చొరవ చూపారని సోనియా గాంధీ కూడా ఓసారి చెప్పారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. శనివారం (జూలై 26) హైదరాబాద్‌లో క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ, ICFAI నిర్వహించిన ఎస్. జైపాల్ రెడ్డి స్మారక అవార్డు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.


మిగతాది 2లో




## సామాజిక న్యాయానికి చాంపియన్ కాంగ్రెస్ పార్టీ

»కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి ఛాంపియన్.

»దళితులు, బలహీన వర్గాలకు అనుకూలంగా కాంగ్రెస్ చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది.

సామాజిక న్యాయానికి ఛాంపియన్ కాంగ్రెస్ పార్టీ అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దళితులకి, బలహీనవర్గాలకు అనుకూలంగా కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకుందన్నారు. బలహీన వర్గాల ముఖ్యమంత్రి అని ప్రకటించిన బీజేపీ కనీసం శాసనసభ నాయకత్వం ఇవ్వలేకపోయిందని విమర్శించారు. బలహీన వర్గానికి చెందిన బండిసంజయ్ ని రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి అకారణంగా తొలగించిందన్నారు.


పేజీ 2లో ▶


## సీఎం రేవంత్‌రెడ్డికి నిద్రలో కూడా కేసీఆర్ గుర్తుకు వస్తున్నారు



హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డికి నిద్రలో కూడా కేసీఆర్ గుర్తుకు వస్తున్నారని, అందుకే ఆయన పేరును పదే పదే ప్రస్తావిస్తున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావుఅన్నారు. భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్ మల్లాపూర్‌లోని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సదస్సులో గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు వల్ల కలిగే నష్టంపై ప్రజంటేషన్ ఇచ్చారు.


పేజీ 2లో ▶


## భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదు





మిగతాది 2లో


## సైనికులారా..



### మీ వివాదాలు మాకొదిలేసి దేశసేవ చేయండి..!

కుటుంబాలకు దూరంగా.. ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లోనైనా దేశ సరిహద్దుల్లో ఉండి సైనికులు నిర్విరామంగా విధులు నిర్వర్తిస్తుంటారు.


2 లో


## భారత సైన్యంలో కొత్త శక్తి.. ‘రుద్ర’



శత్రుమూకల ఆట కట్టించేలా భారత సైన్యం లో ఓ శక్తిమంతమైన దళం ఏర్పాటైంది. భవిష్యత్తు ముప్పును ఎదుర్కొనేలా ‘ఆల్‌ఆర్మ్స్ బ్రిగేడ్’ను ఏర్పాటుచేసినట్లు సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడించారు. దీనికి ‘రుద్ర’ అని పేరు పెట్టినట్లు తెలిపారు. శనివారం ‘కార్గిల్ విజయ్ దివస్ ’ సందర్భంగా ఆయన అమరవీరులకు నివాళు లర్పించారు. భారత సైన్యం ప్రస్తుత సవాళ్లను విజయవంతంగా ఎదుర్కోవడంతో పాటు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఉండేలా ఈ యూనిట్‌ను ఏర్పాటుచేసినట్లు జనరల్ ద్వివేది వెల్లడించారు. పదాతిదళం, యాంత్రిక పదాతిదళం, సాయుధ యూనిట్లు ఫిరంగిదళం, ప్రత్యేక దళాలు,


పేజీ 2లో ▶


## మామునూరు విమానాశ్రయం, టెక్స్‌టైల్ పార్క్‌పై మంత్రుల సమీక్ష



హైదరాబాద్: ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధిపై మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష చేపట్టారు. మామునూరు విమానాశ్రయం, టెక్స్‌టైల్ పార్క్‌పై ఈ భేటీలో చర్చించారు. భూగర్భ డ్రైనేజీ, భద్రకాళి ఆలయ అభివృద్ధిపై సమీక్షించారు. గ్రేటర్ వరంగల్ అభివృద్ధి, ఔటర్ రింగ్ రోడ్డు, రైల్వే పనుల ప్రగతిపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## ప్లీజ్ కాపాడండి..

### మృత్యువుతో పోరాడుతూ బీటెక్ విద్యార్థిని ఆర్తనాదాలు




2 లో

# సంపాదకీయం

## ధన్‌ఖడ్ ఉత్థాన పతనాలు



జూలై 10, 2025న జగదీప్ ధన్‌ఖడ్ చాలా సంతోషంగా ప్రకటించారు: 'సరైన సమయం-ఆగస్టు 2027- లో నేను పదవీ విరమణ చేస్తాను'. 'దైవిక జోక్యానికి లోబడి' అని కూడా ఆయన అన్నారు. ధన్‌ఖడ్ భారత ఉపరాష్ట్రపతి. ఆ రాజ్యాంగ పదవి రీత్యా ఆయన రాజ్యసభకు చైర్మన్. జూలై 21న ఆయన ఆకస్మికంగా తన పదవికి రాజీనామా చేశారు. పర్యవసానంగా రాజ్యసభ చైర్మన్ బాధ్యతల నుంచి కూడా నిష్క్రమించారు. జూలై 10, జూలై 21 మధ్య సంభవించింది జీవితాన్ని వివరించ వీలులేని విషయంగా చేసేదే సుమా! జూలై 21న పార్లమెంటు ఉభయ సభలు సాధారణంగా ప్రారంభమయ్యాయి. అంతకు ముందు రోజు ప్రభుత్వం ఆనవాయితీ ప్రకారం ఉభయ సభలలోని సమస్త పార్టీల నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేసింది. సరే, అన్ని అంశాల పైన చర్చలకు, ప్రవేశపెట్టిన బిల్లులు ఆమోదం పొందేందుకు సహకరించాలని అధికారపక్షం వారు కోరడం, ప్రతిపక్షాల నేతలు సంపూర్ణంగా సహకరిస్తామని చెప్పడం జరిగింది. విచారకరమైన విషయమేమిటంటే ఒక తక్షణ ప్రాధాన్యమున్న అంశంపై సభ ఎప్పుడు, ఎలా చర్చించాలి అన్న విషయమై ప్రభుత్వ, ప్రతిపక్షాల మధ్య ప్రస్తుతం ఏకాభిప్రాయం లేదు. రాజ్యసభలో ప్రతిపక్షం సామాన్యంగా నిబంధన 267 కింద చర్చ జరగాలని పట్టుబడుతుంది. సభా కార్యక్రమాల జాబితాలోని అంశాలను వాయిదా వేసేందుకు ఉపకరించే ప్రత్యేక సాధనమే నిబంధన 267. సంబంధిత తీర్మానాన్ని 'వాయిదా తీర్మానం'గా పేర్కొంటారు. నిబంధన 267 కింద చర్చను కోరడం చెడ్డ విషయమేమీ కాదు. అయితే ఇది ప్రభుత్వాన్ని 'అభిశంసించడం'గా ఎన్డీఏ సర్కార్ పరిగణిస్తోంది (బహుశా, గతంలో కొన్ని ప్రభుత్వాలు కూడా ఇదే వైఖరి తీసుకుని ఉంటాయి). గత 11 సంవత్సరాలలో నిబంధన 267 కింద చర్చకు అధికారపక్షం చివరిసారి అంగీకరించింది నవంబర్ 2016లో 'పెద్ద నోట్ల రద్దు'పై కావడం గమనార్హం. ధన్‌ఖడ్ రాజ్యసభ చైర్మన్ అయిన తరువాత నిబంధన 267 కింద ఎప్పుడూ ఎలాంటి చర్చను అనుమతించలేదు.

ఈ జూలై 21న కూడా భిన్నంగా ఏమీ జరగలేదు బీజేపీ సభ్యుడు ఒకరు నిబంధన 167 కింద పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై చర్చించేందుకు నోటీస్ ఇచ్చారు. పలువురు ప్రతిపక్ష సభ్యులు అదే అంశంపై చర్చకు నిబంధన 267 కింద నోటీసులు ఇచ్చారు. బీజేపీ సభ్యుడి నోటీస్‌ను సభాధ్యక్షుడు స్వీకరించారు. ప్రతిపక్ష సభ్యుల నోటీసులను తిరస్కరించారు. అవి నిర్దేశిత విధానానికి అనుగుణంగా లేవని ఎప్పుడూ చెప్పే కారణాన్నే చెప్పారు. సభలో సహజంగానే గందరగోళం ఏర్పడింది. రాజ్యసభ చైర్మన్ సభా కార్యక్రమాల సలహా సంఘం (బీఏసీ) సమావేశాన్ని మధ్యాహ్నం 12.30 గంటలకు నిర్వహించారు. ప్రభుత్వ ప్రతినిధులుగా జేపీ నడ్డా, కిరణ్ రిజిజు హాజరయ్యారు. కొంతసేపు చర్చ జరిగిన తరువాత ఆ సమావేశాన్ని సాయంత్రం 4.30 గంటలకు వాయిదా వేశారు. బీఏసీ మళ్లీ సమావేశమైనప్పుడు కేబినెట్ మంత్రులు ఇరువురూ హాజరు కాలేదు. చైర్మన్ ఆ సమావేశాన్ని మళ్లీ వాయిదా వేశారు. ఆ రాత్రి 9.35 గంటలకు ధన్‌ఖడ్ 'వైద్యుల సలహా' మేరకు ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. ఏ పార్టీ కానీ, ఏ ఎంపీ కానీ రాజీనామాను ఉపసంహరించుకోవాలని ధన్‌ఖడ్‌ను కోరలేదు. జూలై 22న డిప్యూటీ చైర్మన్ 'ఉపరాష్ట్రపతి పదవి ఖాళీ అయింది' అని క్లుప్తంగా ప్రకటించారు. ధన్‌ఖడ్‌కు గుడ్‌బై చెప్పేందుకు అధికార పక్షం నిర్ణయించుకున్నదని స్పష్టమయింది. ఆయనకు వీడ్కోలు ఇవ్వడానికి కూడా ప్రభుత్వం సుముఖంగా లేదు.

ధన్‌ఖడ్‌కు ఎన్డీఏ ప్రభుత్వం చాలా రుణపడి ఉన్నదని చెప్పక తప్పదు. ప్రతిపక్షాలను అదుపులో ఉంచడంలో ఆయన అద్వితీయంగా వ్యవహరించారు. 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' విషయమై ఆరెస్సెస్ / బీజేపీ వైఖరిని ఆయన పూర్తిగా సమర్థించారు. రాజ్యాంగ మున్నుడిలోని 'సెక్యులర్', 'సోషలిస్ట్ ' అనే పదాలను తొలగించాల్సిందేనని కూడా ధన్‌ఖడ్ డిమాండ్ చేశారు. కేశవానంద భారతి కేసులో మౌలిక నిర్మాణం సిద్ధాంతాన్ని సుప్రీంకోర్టు ప్రతిపాదించడాన్ని ఆయన విమర్శించారు. పార్లమెంటు ఆమోదించిన చట్టాలపై న్యాయసమీక్ష సిద్ధాంతాన్ని ధన్‌ఖడ్ ప్రశ్నించారు. సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులను నియమించే హక్కు ప్రభుత్వానికి ఉందని ఆయన సమర్థించారు. ఈ నియామకాలలో న్యాయవ్యవస్థ నిర్ణయాలకు ప్రాధాన్యముందన్న ప్రతిపాదనను ధన్‌ఖడ్ కొట్టివేశారు. చట్టసభలు ఆమోదించిన బిల్లులను మూడు నెలలలోగా ఆమోదించాలని అధికరణ 142 కింద గవర్నర్లు, రాష్ట్రపతిని సుప్రీంకోర్టు ఆదేశించడం సరికాదని ఆయన గర్హించారు. అధికరణ 105కు విరుద్ధంగా సభ్యులు తమ ప్రసంగాలలో ఉటంకించే సమాచారం, గణాంకాలను ధ్రువీకరించాలని ఆదేశించారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌ను ఘనంగా ప్రస్తుతించారు. వివిధ అంశాలపై ఆయన వైఖరులు కరడుగట్టిన మితవాదుల అభిప్రాయాలకు అనుగుణంగా ఉండేవి. సహజంగానే అవి బీజేపీకి సంతృప్తి కలిగించే విధంగా ఉండేవి.ధన్‌ఖడ్ తన రాజకీయ జీవితంలో జనతాదళ్, చంద్రశేఖర్ ఆధ్వర్యంలోని సమాజ్‌వాది జనతా పార్టీ, కాంగ్రెస్, బీజేపీలలో ఉన్నారు. పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా ధన్‌ఖడ్ నియమితుడవడంతో ఆయన రాజకీయ జీవితం పునరుత్థానమయింది. గవర్నర్‌గా ఆయన వ్యవహరించిన తీరు, మమతా బెనర్జీ ప్రభుత్వంతో కలహించడం ఆయన బీజేపీ అనుకూల వైఖరిని స్పష్టం చేశాయి. గవర్నర్ పదవి గౌరవాన్ని ఆయన ఏ విధంగానూ పెంపొందించలేదు. అయినప్పటికీ ఉపరాష్ట్రపతిగా ధన్‌ఖడ్‌కు పదోన్నతి లభించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. రాజ్యసభ కార్యక్రమాలను ఆయన నిర్వహించిన తీరుకు విసిగిపోయిన ప్రతిపక్షాలు ఆయనపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించాయి. అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కోవలసిన మొదటి రాజ్యసభ చైర్మన్ ధన్‌ఖడే కావడం విశేషం.

ధన్‌ఖడ్, ఆరెస్సెస్ / బీజేపీ మధ్య సుహృద్భావ సంబంధాలు ఎందుకు విచ్ఛిన్నమయ్యాయి? జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టాలనే ఆలోచన జూలై 15న కాంగ్రెస్ పార్లమెంటరీ వ్యూహ బృందం సమావేశంలో అంకురించింది. 63 మంది సభ్యులు సంబంధిత తీర్మానంపై సంతకాలు చేశారు. ఈ కారణంగా జూలై 21న ఆ తీర్మానాన్ని ఆమోదించడం ధన్‌ఖడ్‌కు తప్పనిసరి అయింది (అదే రోజున లోక్‌సభలో ప్రభుత్వం స్వయంగా అటువంటి తీర్మానాన్ని ప్రవేశపెట్టింది). ఈ తీర్మానం మూలంగా జస్టిస్ శేఖర్ యాదవ్ అభిశంసన తీర్మానంపై కూడా ధన్‌ఖడ్ నిర్ణయం తీసుకోవల్సి వచ్చింది. ఆయన గత ఏడు నెలలుగా ఈ అభిశంసన తీర్మానాన్ని స్వీకరించేందుకు ఆమోదించలేదు. ఈ రెండు అభిశంసన తీర్మానాలపై ధన్‌ఖడ్ నిర్ణయాలే ఆయన రాజీనామాకు దారితీశాయనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. నేను ఈ అభిప్రాయంతో విభేదిస్తున్నాను. ఆయన రాజీనామా వెనుక 'ప్రస్తుతానికి తెలియని కారణాలు' ఉన్నాయని నేను భావిస్తున్నాను. జీవితం ఒక రహస్యం, అది కొన్నిసార్లు అమర్యాదకరంగా ఉంటుంది.

# అత్యంత విశ్వసనీయ నేతగా మోదీ..

మొదటిపేజీ తరువాయి

ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని నరేంద్ర మోదీ నిలిచారు. మార్నింగ్ కన్సల్ట్ సంస్థ నిర్వహించిన గ్లోబల్ లీడర్ సర్వేలో ఇది వెల్లడైంది. ఈవిషయాన్ని తెలుపుతూ భాజపా నేత అమిత్ మాలవీయ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. భారతీయులతో పాటు ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది విశ్వసించే నాయకుడిగా ప్రధాని మోదీ అగ్రస్థానంలో నిలిచారని మాలవీయ పేర్కొన్నారు. భారత్ సురక్షితమైన చేతుల్లోనే ఉందన్నారు.

ఏడాది జులై 4-10 మధ్య మార్నింగ్ కన్సల్ట్ ఈ సర్వే నిర్వహించింది. అందులో ప్రపంచంలో అత్యంత విశ్వసనీయత కలిగిన నాయకుడిగా 75శాతం మద్దతుతో మోదీ మొదటిస్థానంలో నిలిచారు. 57శాతంతో దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే-మ్యుంగ్ రెండో స్థానంలో ఉన్నారు. అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలి, కెనడా ప్రధాని మార్క్‌కార్నీ తదితరులు ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఇక, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 44శాతంతో ఎనిమిదో స్థానంలో నిలిచారు.

ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ కలిగిన నేతగా మోదీ పలుమార్లు తొలిస్థానంలో నిలిచారు. 2021 సెప్టెంబరులో మార్నింగ్ కన్సల్ట్ నిర్వహించిన సర్వేలో ప్రధానికి 70శాతం మద్దతు లభించింది. 2022 ప్రారంభంలో 71 శాతంతో అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడిగా ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉన్నారు. ఆ తర్వాత ఏప్రిల్, సెప్టెంబర్, డిసెంబర్‌లలో నిర్వహించిన సర్వేల్లో 76శాతం మద్దతు దొరికింది. 2024 ఫిబ్రవరిలో 78శాతంతో మరోసారి అగ్రస్థానానికి చేరుకొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి నిద్రలో కూడా కేసీఆర్ గుర్తుకు వస్తున్నారు

మొదటిపేజీ తరువాయి

ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలు, భవిష్యత్ కార్యాచరణపై బీఆర్ఎస్వీ నేతలకు హరీశ్‌రావు దిశానిర్దేశం చేశారు.

"రేవంత్‌రెడ్డి ఏనాడూ జై తెలంగాణ అనలేదు. ఉద్యమ గుర్తులు, చరిత్ర చెరిపేసే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి పాలనలో నీళ్లు ఆంధ్రాకు, నిధులు ఢిల్లీకి వెళుతున్నాయి. కాంగ్రెస్, భాజపా, చంద్రబాబు కలిసి రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారు" అని ధ్వజమెత్తారు. ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని.. కృష్ణా, గోదావరి జలాల్లో వాటాను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. గురు శిష్యులు కలిసి తెలంగాణకు చేస్తున్న అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు. గోదావరి జలాలను ఏపీకి తరలించే కుట్ర చేస్తున్నారని, రేవంత్‌రెడ్డి నిలదీసే పరిస్థితి లేదన్నారు. కేసీఆర్ నేతృత్వంలో మరో ఉద్యమానికి శ్రీకారం చుడతామని, అవసరమైతే భారత రాష్ట్రసమితి తరఫున సుప్రీంకోర్టుకు వెళ్తాం" అని హరీశ్‌రావు తెలిపారు.

## సామాజిక న్యాయానికి చాంపియన్ కాంగ్రెస్ పార్టీ : పొన్నం ప్రభాకర్

మొదటిపేజీ తరువాయి

బీజేపీ బడుగు బలహీన వర్గాలకు వ్యతిరేకమని విమర్శించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేసి తీరుతామని అన్నారు పొన్నం. రిజర్వేషన్ల తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు వెళ్తామని చెప్పారు. కులగణనకి అనుకూలంగా కాంగ్రెస్ ముగ్గురికి మంత్రి పదవులు , ఎమ్మెల్సీ స్థానాలు ఇచ్చిందన్నారు. రిజర్వేషన్ లకి వ్యతిరేకంగా పోరాడిన కరుడుగట్టిన బలహీన వర్గాల వ్యతిరేకి రాంచంద్రరావుకి బీజేపి అధ్యక్ష పదవి కట్టబెట్టిందని ఆరోపించారు. రిజర్వేషన్లపై తమను ప్రశ్నిస్తున్న బీజేపీ నాయకులు ముందుగా వారి అలోచన విధానాన్ని మార్చుకోవాలని సూచించారు. కిషన్ రెడ్డి తన మంత్రి పదవికి రాజీనామా చేసి అరవింద్, లక్ష్మణ్, ఈటెల రాజేందర్, అర్ కృష్ణయ్య లాంటి బిసిలకి ఇవ్వాలని సూచించారు పొన్నం . రాష్ట్రపతి వద్ద ఉన్న బీసీ రిజర్వేషన్లకు బీజేపి సహాకరించాలని పొన్నం చెప్పారు.

## భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదైంది. సీఎం రేవంత్‌రెడ్డిపై కౌశిక్‌రెడ్డి అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని రాజేంద్రనగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎమ్మెల్యేపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు రాజేంద్రనగర్ పోలీసులు తెలిపారు.

నిన్న సీఎంపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. దీంతో కౌశిక్‌రెడ్డి నివాసానికి ఆయన మద్దతుదారులు, భారత రాష్ట్ర సమితి శ్రేణులు భారీగా చేరుకున్నారు. కొండాపూర్‌లోని కొల్లా లగ్జరీస్‌లో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి నివాసం ఉండగా.. ఆయన ఇంటిపై ఏ క్షణమైన దాడి జరిగే అవకాశం ఉందనే సమాచారంతో పోలీసులు మోహరించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దాడి చేస్తే అడ్డుకునేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు చెబుతున్నారు.

## జైపాల్ రెడ్డి లేకుంటే తెలంగాణ వచ్చేది కాదు.. ఆయన సహకారం ఎప్పటికీ మరువలేం

మొదటిపేజీ తరువాయి

ప్రముఖ ఆర్థిక నిపుణులు మోహన్ గురుస్వామికి జైపాల్ రెడ్డి డెమెక్రసీ తొలి అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. జైపాల్ రెడ్డికి ప్రతిపక్ష పార్టీలతో కేవలం సిద్ధాంతపరంగా మాత్రమే విభేదాలు ఉండేవని, రాజకీయాల్లో ఆయన 40 ఏళ్ల పాటు అజాతశత్రువుగా ఉన్నారని కొనియాడారు. సమాచార హక్కు చట్టం రావడంలో జైపాల్ రెడ్డి పాత్ర ఎంతో ఉందన్నారు. సంస్కరణల అమలుకు జైపాల్ రెడ్డి ఎంతో తాపత్రయపడేవారన్నారు. కల్వకుర్తి ప్రాంతంలో మార్పుల కోసం జైపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారని అన్నారు.

తెలంగాణ నుంచి పీవీ నర్సింహా రావు తర్వాత అంత పేరు తెచ్చుకున్నది జైపాల్ రెడ్డి మాత్రమేనన్నారు. రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గాలని జైపాల్ రెడ్డి చెప్పుండేవారని ఆయన నమ్మిన సిద్ధాంతాన్ని మేం ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. వ్యక్తిగత రాజకీయాలకంటే సిద్ధాంతపరమైన రాజకీయాలు ముఖ్యమన్నారు. ప్రస్తుతం ఐడియోలాజికల్ పాలిటిక్స్ పోయి స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని.. సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసేవాళ్లు దేశ రాజకీయాల్లో తగ్గుతూ వస్తున్నారని.. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదమని అభిప్రాయపడ్డారు. యూనివర్శిల నుంచే సిద్ధాంతపరమైన రాజకీయాలు తయారు అవుతాయని పేర్కొన్నారు.

# సైనికులారా..

### మీ వివాదాలు మాకొదిలేసి దేశసేవ చేయండి..!

మొదటిపేజీ తరువాయి

కుటుంబాలకు దూరంగా.. ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లోనైనా దేశ సరిహద్దుల్లో ఉండి సైనికులు నిర్విరామంగా విధులు నిర్వర్తిస్తుంటారు. శత్రుమూకలను అడ్డుకుంటూ ప్రజలను కంటికిరెప్పలా కాచుకుంటారు. వారికోసం కేంద్ర ప్రభుత్వం వినూత్న సేవలను అందుబాటులోకి తీసుకురానుంది. . 'నల్సా వీర్ పరివార్ సహాయతా యోజన 2025' పేరుతో సైనికుల కుటుంబాలకు న్యాయసహాయం అందించనుంది. జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్‌లో జస్టిస్ సూర్యకాంత్ ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. ఆయన ప్రస్తుతం నల్సా (నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ)కు ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా ఉన్నారు.

ఆపరేషన్ సిందూర్ తర్వాత ఈ పథకం ఆలోచన వచ్చిందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. సరిహద్దుల్లో వీరోచితంగా పోరాడుతున్న సైనికులకు న్యాయవ్యవస్థ నుంచి సహాయం అందాలని జస్టిస్ సూర్యకాంత్ భావించారని పేర్కొన్నాయి. దీనికింద వారు సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించనున్నారు. జవాన్లు కఠినమైన భౌగోళిక ప్రాంతాల్లో విధులు నిర్వర్తిస్తుంటారు. వారికి తరచూ సెలవులు దొరికే పరిస్థితి ఉండదు. అలాంటప్పుడు కుటుంబ ఆస్తిపాస్తులు, గృహసంబంధమైన వివాదాల విషయమై కోర్టు విచారణకు హాజరయ్యే వీలు ఉండదు. ఈ విచారణలకు ఎలాంటి ఆటంకం కలగకుండా కొనసాగేలా ఈ స్కీమ్ కింద నల్సా ఏర్పాట్లు చేస్తుంది. సైనికుల తరఫున కేసుల్ని ముందుకుతీసుకెళ్తారు. బీఎస్ఎఫ్, సీఆర్పీఎఫ్, ఇండో టిబెటెన్ బోర్డర్ పోలీస్ లకు కూడా ఈ సహాయం అందనుంది.

## భారత సైన్యంలో కొత్త శక్తి.. 'రుద్ర'

మొదటిపేజీ తరువాయి

మానవరహిత వైమానిక వ్యవస్థలు వంటి వ్యవస్థలతో కూడిన దళం ఇది అని వెల్లడించారు. సరిహద్దులోని శత్రువుల వెన్నులో వణుకు పుట్టించేందుకు "భైరవ్" అనే లైట్ కమాండో బెటాలియన్ యూనిట్లను కూడా ఏర్పాటుచేసినట్లు తెలిపారు. కాగా.. ఇప్పటికే రెండు పదాతిదళ బ్రిగేడ్‌లు రుద్రలో భాగమైనట్లు అధికారిక వర్గాలు తెలిపాయి.

ఈసందర్భంగా ఆపరేషన్ సిందూర్ గురించి కూడా ఆయన మాట్లాడారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి దేశం మొత్తాన్ని కలచివేసిందన్నారు. దీనికి ప్రతిస్పందనగా ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్రవాదాన్ని సహించేది లేదనే గట్టి సందేశాన్ని పాకిస్థాన్‌కు ఇచ్చామన్నారు. దేశ ప్రజల విశ్వాసం, ప్రభుత్వం ఇచ్చిన స్వేచ్ఛ కారణంగా ఇది సాధ్యమైందన్నారు. మన ఐక్యత, సార్వభౌమత్వాన్ని సవాలు చేయడంతో పాటు ప్రజలకు హాని చేయాలని చూసేవారికి ఇది సరైన సమాధానం చెప్పిందన్నారు. పాక్‌లోని ఉగ్రమూకల సదుపాయాలను నేలమట్టం చేయడంతో పాటు ఆ దేశ దుందుడుకు చర్యలను కూడా అరికట్టామన్నారు. భారత్ నిర్ణయాత్మకమైన విజయం సాధించిందని వ్యాఖ్యానించారు.

# ప్లీజ్ కాపాడండి..

### మృత్యువుతో పోరాడుతూ బీటెక్ విద్యార్థిని ఆర్తనాదాలు

మొదటిపేజీ తరువాయి

షాద్‌నగర్: రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ చౌరస్తాలో శనివారం ఉదయం ఘోర ప్రమాదం జరిగింది. ట్యాంకర్ లారీ ఢీకొట్టడంతో ద్విచక్రవాహనంపై వెళ్తున్న తండ్రి, కుమార్తె మృతి చెందారు. సీఐ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. షాద్‌నగర్‌కు చెందిన మచ్చేందర్.. శంషాబాద్ వర్ధమాన్ కళాశాలలో బీటెక్ చదువుతున్న తన కుమార్తె మైత్రిని కాలేజీకి పంపించేందుకు బైక్‌పై బస్టాప్‌కు బయలుదేరారు. షాద్‌నగర్ చౌరస్తా వద్దకు రాగానే వీరి ద్విచక్రవాహనాన్ని ట్యాంకర్ లారీ ఢీకొట్టింది. మచ్చేందర్ ఘటనాస్థలిలోనే మృతి చెందగా, మైత్రికి తీవ్రగాయాలై లారీ టైర్ల మధ్యలో ఇరుక్కు పోయింది. కాపాడండి అంటూ మైత్రి చేసిన ఆర్తనాదాలు స్థానికులను కంటతడి పెట్టించాయి.

ప్రమాదం జరిగిన వెంటనే అతి కష్టమ్మీద తన మొబైల్‌ను సమీపంలో ఉన్న ఓ వ్యక్తికి ఇచ్చి కుటుంబ సభ్యులకు ఫోన్ చేయాలని ప్రాధేయపడటం అక్కడి వారిని కన్నీరు పెట్టించింది. అదే సమయంలో స్నేహితురాలి నుంచి మైత్రికి ఫోన్లు రావడంతో.. స్థానికులు ప్రమాదం విషయం చెప్పి ఆమె బంధువులకు సమాచారం అందేలా చేశారు. కాసేపటికి మైత్రి కూడా కన్నుమూసిందని సీఐ తెలిపారు. లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఉపాధ్యాయుల పదోన్నతులకు తెలంగాణ ప్రభుత్వం పచ్చజెండా

హైదరాబాద్: తెలంగాణలో ఉపాధ్యాయుల పదోన్నతులకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. దీనికి సంబంధించిన దస్త్రంపై సీఎం రేవంత్‌రెడ్డి సంతకాలు చేశారు. ఈ నేపథ్యంలో త్వరలో ఎస్జీటీలు, స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు రానున్నాయి. దీనికి సంబంధించి రెండు రోజుల్లో షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది.

రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2000 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు లభించే అవకాశం ఉంది. స్కూల్ అసిస్టెంట్లకు గెజిటెడ్ హెడ్‌మాస్టర్‌లుగా పదోన్నతి రావాల్సి ఉంది. గతేడాది సుమారు 1500 మంది స్కూల్ అసిస్టెంట్లకు ఈమేరకు పదోన్నతి ఇచ్చారు. కొన్ని కారణాల వల్ల మల్టీజోన్-2లో మిగిలిపోయినవి, పదవీ విరమణ వల్ల సుమారు 750 గెజిటెడ్ హెచ్ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతి ఇచ్చి వీటిని భర్తీ చేయాల్సి ఉంటుంది. కొంతకాలంగా ఉపాధ్యాయులు దీనికోసం ఎదురుచూస్తున్నారు. తాజాగా దీనికి సంబంధించిన ఫైల్ క్లియర్ అయ్యింది.

పదోన్నతులతో ఖాళీ అయ్యే స్కూల్ అసిస్టెంట్ పోస్టులను ఎస్జీటీలతో భర్తీ చేయనున్నారు. అదేవిధంగా డీఎస్సీ-2012 తర్వాత పీఈటీ, భాష పండితులకు కూడా అప్‌గ్రేడ్ చేయాల్సి ఉంది. వీరు దాదాపు 800 మంది ఉన్నారు. వారి పదోన్నతికి కూడా ప్రభుత్వం అనుమతించినట్లు సమాచారం. ఇలా దాదాపు 2 వేల మంది పదోన్నతులు పొందే అవకాశం ఉంది. జూన్ 30 వరకు ఉన్న ఖాళీలను ఆధారంగా తీసుకుని ఈ ప్రక్రియ చేపట్టనున్నట్లు సమాచారం. ఇప్పటికే చాలా పాఠశాలల్లో రెగ్యులర్ హెడ్‌మాస్టర్లు లేకపోవడం వల్ల.. ఈ కొరత తీర్చేందుకు ప్రభుత్వం వేగంగా ఈ ప్రక్రియను పూర్తిచేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# ఏమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఖబడ్దార్. అని హెచ్చరించిన కాంగ్రెస్ నాయకులు

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జులై 26**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై, రాష్ట్ర మంత్రులపై,నిరాదరణమైన అరోపణలు చేస్తే ఊరుకునేది లేదు.ఏమ్మెల్సీ & టీపీసీసీ ఉపాధ్యక్షులు శ్రీ బల్మూర్ వెంకట్ జోలికి వస్తే హుజూరాబాద్ నియోజకవర్గంలో నిన్ను తిరుగనియ్యం పాడి కౌశిక్ రెడ్డి బల్మూర్ వెంకట్ మీ తెరాస ప్రభుత్వం చేసిన ప్రజా వ్యతిరేక విధానాలపై ఎన్నో ఉద్యమాలు,పొరాటాలు చేసిన ప్రజా నాయకుడు తెరాస ప్రభుత్వం వంద అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిన భయ పడక నిత్యం రాష్ట్ర ప్రజలకు . విద్యార్థులకు , నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం చేసిన అన్యాయాలకు నిరంతరం వారికి న్యాయం జరిగేలా పొరాటాలు చేశాడు.అదే నువ్వు కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ లో ఉంటు తెరాస పార్టీ కి కోవర్ట్ గా మారి అమ్ముడు పోయావు.బల్మూర్ వెంకట్ హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజల గుండెళ్ళో ఉన్నాడు.అన్న అంటే నేను ఉన్న అంటు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటు ఎవరికి ఏ ఆపద వచ్చినా హాస్పిటల్ అవసరాలు అయిన విద్యార్థులకు ఫీజుల విషయంలో కానీ,శుభ, అశుభ కార్యాలకు హజరౌతు నియోజకవర్గ ప్రజల మన్ననలు, ఆదరణలు పొందుతున్నాడు.బైఎన్నికలలో తెలంగాణలో తెరాస ప్రభుత్వం ఉన్నా నియోజకవర్గంలోని ఇతర పార్టీ నాయకులకు కొట్లాది రూపాయలు ఇచ్చి కొనుకున్నా,కొట్లాది రూపాయల అబివృద్ధి



పనులు చేసినా నువ్వు సపోర్ట్ చేసిన బి ఆర్ ఎస్ అభ్యర్థిని ఎందుకు గెలిపించుకొలేక పొయారో సమాధానం చెప్పాలి.ఇంక సిగ్గు లేకుండా మా బల్మూర్ వెంకట్ ని పదె పదే ఓట్లు తక్కువ వచ్చాయి అని విమర్శించే స్థాయి నీది కాదు గుర్తు పెట్టుకో ఏమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డీ .మొన్న మూడు రోజుల క్రితం ఏమ్మెల్సీ బల్మూర్ వెంకట్ హుజూరాబాద్ నియోజకవర్గానికి సుడి గాలి పర్యటనకు వస్తే నియోజకవర్గ ప్రజల నుండి వచ్చిన ఆదరణను చూశావు కదా. గత ఏడు నెలల క్రితం జరిగిన జనరల్ ఎన్నీకలలో నువ్వు ఎంత దిగజారి పోయి బార్యను, మైనారిటీ తీరని చిన్న అమ్మాయి నీ కూతురు ను ఎన్నికల్లో ప్రచారం చేయించిన నీచ రాజకీయ చరిత్ర నీది.బార్య, కూతురును ఓటర్ల కాళ్ళు మొక్కించి ఓట్లు వేయకపోతే మా కుటుంబం శవయాత్ర చూస్తారని ప్రచారం చేసుకొని సానుభూతితో గెలిచి ఇప్పుడు నీ నీచ బుద్ధి,నీచ రాజకీయాలు,నీ అసలు రూపం చూపిస్తున్నావు.బల్మూర్ వెంకట్ బై ఎన్నికలలో ఓడి పోయిన కూడా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉన్నాడు.

నీకు దమ్ము, ధైర్యం ఉంటే ఇప్పుడు నీ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్ళీ పోటీ చెయ్యి.

నీ పిచ్చి చేష్టలు,నీ వెకిలి చేష్టలతో నీమీద నియోజకవర్గ ప్రజలకు నమ్మకం, విశ్వాసం పోయింది. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు వ్యతిరేకంగా, జీర్ణించుకోలేక ప్రచారం చేస్తున్నావు.కేసిర్, కేటిఆర్ ల మెప్పు పొందటానికి ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీ ని, బదనాం చేయాలని చూస్తున్నావు.నీ అబద్ధాల దొంగ మాటలు నమ్మే పరిస్థితిలో ఎవరు లేరు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి, మంత్రులు రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తుంటే ఈ బి ఆర్ ఎస్ నాయకులు ఫోన్ ట్యాపింగ్ కొత్త నాటకం తెరలేపుతున్నారు.కౌశిరెడ్డి నీకు నియోజకవర్గ ప్రజలు నీకు తగిన గుణపాఠం చెబుతారు.

నీకు డిపాజిట్ కూడా దక్కదు. నీ నిరాదరణమైన అనుచిత వ్యాఖ్యలను వెనుకకు తీసుకుని రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బేషరతుగా క్షమాపణ చెప్పాలి. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా మహిళలపై చులకనగా మాట్లాడుతున్నావు వారి కాళ్ళు మొక్కి క్షమాపణ చెప్పాలి.

లేదంటే రాష్ట్ర ప్రజలు , మహిళలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఊరుకొనే ప్రసక్తే లేదని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమం లో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు సలీం పాష, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోతుల శ్రీనివాస్, సింగిరెడ్డి రంజిత్ రెడ్డి,గొట్టే ప్రభుదాస్,చిలువేరు రాజమౌళి, గుర్రపు మురళి,అకినపెల్లి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అద్భుత ఫలితాలు సాధించిన పదవ తరగతి విద్యార్థులు..

- రాష్ట్ర ద్వితీయ స్థానంలో సంగారెడ్డి జిల్లా
- సన్మానించిన జిల్లా కలెక్టర్





**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి**

ఐఐఐటీ (IIIT) బాసర, మహబూబ్ నగర్ లలో అత్యధిక సీట్లు సాధించి పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో సంగారెడ్డి జిల్లా ద్వితీయ స్థానంలో నిలిచి ప్రత్యేకత చాటుకుంది. శనివారం జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన 11 మంది విద్యార్థులను కార్యాలయంలో సన్మానించి వారికి వ్యక్తిత్వ వికాసంకు సంబంధించిన తొమ్మిది పుస్తకాల సెట్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులందరూ భవిష్యత్తులో బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకోచ్చి జిల్లాను విద్యారంగంలో ముందు ఉంచాలని సూచించారు. ఇందులో ఇన్స్పైర్ నామినేషన్ సంబంధించిన కరపత్రాన్ని కూడా విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. వెంకటేశ్వర్లు, సీఎంఓ వెంకటేశం, ఏఎంఓ బాలయ్య , డీఎస్ఓ పి.సిద్ధారెడ్డి, మండల విద్యాధికారి జోగప్ప, ప్రధానోపాధ్యాయులు వెంకట రాజయ్య, యాదవ రెడ్డి, సోమశేఖర్ తోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టీచర్లపై బోధనేతర బాధ్యతలు

- పనికిరాని కారర్యక్రమాలతో నెత్తిన భారం
- యూటిఎఫ్ ఆధ్వర్యంలో టీచర్లే నిరసన

**కరపత్రం ప్రతినిధి చిత్తూరు,జూలై26**

రెండు నెలలుగా నిర్లక్ష్యానికి గురవుతున్న క్యాడర్ స్ట్రెంత్ సమస్య వెంటనే పరిష్కరించి జీతాలు చెల్లించాలని చిత్తూరు డీఈఓ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ నిరసన తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన నాటి నుండి ఉపాధ్యాయులు బోధనకంటే బోధనేతర పనులకే ఎక్కువ సమయం కేటాయించవలసి వస్తున్నదన్నారు. ముఖ్యంగా యోగాంధ్ర, మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం, శిక్షణా తరగతులు పేరుతో అనేక కార్యక్రమాలు ఉపాధ్యాయులను బోధనకు దూరం చేసాయని తెలిపారు. ఇవి కాకుండా ప్రతీరోజూ ఏదో ఒక సమాచారం విద్యాశాఖ అత్యవసరమంటూ యాప్లలో అప్లోడ్ చేయమంటున్నదని తెలిపారు. విద్యా కిట్లు పంపిణీ అప్లోడ్ చేయాలంటూ చేసిన ఒత్తిడి, ఇవికాక ఉపాధ్యాయులకు ఏ మాత్రం సంబంధంలేని 'పి 4' వంటి విషయాలు కూడా ఉపాధ్యాయులపై మోపుతున్నారని పేర్కొన్నారు. యాప్ల భారం తగ్గిస్తామని చెబుతూనే ఒకే యాప్లో అనేక సమాచారాలు పెట్టమంటున్నారన్నారు. క్రిందిస్థాయి అధికారుల ఒత్తిడి తట్టుకోలేకున్నారని పేర్కొన్నారు.బదిలీలు గడచి నెలరోజులు గడవినా ఇప్పటికీ వేలాదిమంది ఉపాధ్యాయులు రిలీవింగ్కు నోచుకోలేదని అన్నారు. వేలాది పాఠశాలలు సింగిల్ టీ-చర్ స్కూల్సుగానే పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. పేరుకు 5గురు టీచర్లు ఇచ్చినా పలు పాఠశాలల్లో ఇద్దరే పనిచేస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయులపై బోధనా భారం ఎక్కువగా ఉందని, మరోవైపు ఉపాధ్యాయులు సెలవులు వినియోగించుకునే స్వేచ్ఛ లేకుండా ఆంక్షలు విధిస్తున్నారని ఆగ్రహించారు.

## కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా భగ్గుమన్న హుజూరాబాద్ కాంగ్రెస్.

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ జులై 26**

- కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.
- 5 మండలాల పోలీసు స్టేషన్ లో ఫిర్యాదులు.
- ప్రణవ్ ఆదేశాల మేరకు కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు..

హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలు హుజురాబాద్ లో దుమారాన్ని రేపాయి.హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అదేశాలతో నియోజకవర్గ పరిధిలోని హుజూరాబాద్,జమ్మికుంట,ఇల్లందకుంట,వీణవంక,కమలాపూర్ మండలాల్లోని ప్రధాన చౌరస్తాలలో కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.కమలాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో గాడిదపై కౌశిక్ రెడ్డి చిత్రపటాన్ని ఉంచి ఊరేగించారు.ఖబర్దార్ కౌశిక్ రెడ్డి అంటూ నిరసన తెలిపారు.అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ లలో కౌశిక్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు అందజేశారు.ఈ




సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ ఓనమాలు నేర్పిన కాంగ్రెస్ పట్ల కౌశిక్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గమని తక్షణమే కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సమయంలో మహిళలను అడ్డుపెట్టుకొని గెలిచిన కౌశిక్ రెడ్డి ఇప్పుడు అదే మహిళలను ఫోన్ టాపింగ్ పేరిట మరో రాజకీయం చేస్తున్నాడని మండిపడ్డారు.కౌశిక్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పకపోతే హుజూరాబాద్




నియోజకవర్గంలో తీరగనియ్యమని నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల అధ్యక్షులు,సీనియర్ నాయకులు,మహిళా అధ్యక్షురాల్లు,బ్లాక్ కాంగ్రెస్,యువజన కాంగ్రెస్,ఎన్.ఎస్.యూ.ఐ.నాయకులు,బీసీ,సేవాదళ్,ఎస్సీ,ఎస్టీ మైనారిటీ,అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చలో వేములవాడ విజయవంతం - 400 వాహనాల భారీ కాన్వాయ్





**కరపత్రం ప్రతినిధి వేములవాడ జులై 26**

సికింద్రాబాద్ నుంచి వేములవాడ వరకు రాష్ట్రం నలుమూలల నుండి మున్నూరు కాపు ముద్దుబిడ్డలు గర్జన – కొత్త అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్‌కు ఘన స్వాగతం – పూజలు, బాణా సంచా, నినాదాలతో ర్యాలీ మార్గమంతా ఉత్సాహం – వేములవాడలో 2000 మందితో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం అంగరంగ వైభవంగా ఈ కార్యక్రమానికి తెలంగాణ నలుమూలల నుండి వేలాది మంది మున్నూరు కాపు సోదరులు హాజరయ్యారు. సికింద్రాబాద్‌లోని రాజరాజేశ్వర గార్డెన్ నుండి భారీ ర్యాలీ ప్రారంభమైంది, మార్గమధ్యలో మేడ్చల్ నియోజకవర్గం శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి కీసర మండల సంఘం ఆధ్వర్యంలో పుటం పురుషోత్తం రావు పటేల్‌కు ఘన స్వాగతం పలికారు. ప్రజ్ఞాపూర్, సిద్దిపేట, సిరిసిల్ల వంటి ప్రాంతాల్లో కూడా మున్నూరు కాపు సోదరులు స్వాగత తోరణాలు ఏర్పాటు చేసి, బాణాసంచా కాల్చి, 'జై మున్నూరు కాపు' నినాదాలతో తమ అభిమానాన్ని చాటుకున్నారు.వేములవాడలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో, రాష్ట్ర అధ్యక్షులు పెద్ది పెంటయ్య ముఖ్య అతిథి, మాజీ ఎమ్మెల్యే వినయభాస్కర్ చేతుల మీదుగా నూతన యూకార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసింది. ఈ కార్యక్రమంలో దాదాపు 2000 మంది మున్నూరు కాపు కుల బాంధవులు పాల్గొన్నారు.నూతనంగా ఎన్నికైన మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉపాధ్యక్షులు డాక్టర్ ఉప్పు రవీందర్ పటేల్ ప్రమాణ స్వీకారం చేసి, నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కుల సోదరులు ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ నియామకంపై డాక్టర్ ఉప్పు రవీందర్ పటేల్ మాట్లాడుతూ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పటేల్, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, శాసనసభ్యులు గంగుల కమలాకర్, మాజీ శాసనసభ్యులు వినయ్ భాస్కర్, అపెక్స్ కౌన్సిల్ సభ్యులు కనకయ్య, విట్టల్, వి. ప్రకాష్, మీసాల చంద్రయ్య, సుంకరీ బాలకిషన్ సహా ప్రముఖులకు, రాజకీయ నాయకులకు, మరియు తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. తమ కులానికి సేవ చేసే అదృష్టం లభించినందుకు మరింత బాధ్యత పెరిగిందని, తన వంతు సహాయ సహకారాలు కులానికి అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు బండి పద్మ, కోశాధికారి, వివిధ జిల్లాల మున్నూరు కాపు అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, వర్కింగ్ ప్రెసిడెంట్లు, ముప్పిడి సునీల్ పటేల్, నలువాల రవీందర్ పటేల్, డి. సంతోష్ పటేల్, అమరేందర్ పటేల్, బొల్లం లింగమూర్తి పటేల్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొమ్మ రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు కర్ర రాజశేఖర్, వివిధ జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారంతా డాక్టర్ ఉప్పు రవీందర్ పటేల్‌కు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి దహనం చేసి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నాయకులు

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జూలై 26**
ఇటీవల కాలంలో తెలంగాణ ప్రజల గొంతుకగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు గురించి ప్రశ్నిస్తూ , పార్టీ వీడిన ఎమ్మెల్యేల అనర్హత వేటు విషయంలో బలంగా కొట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను తెలంగాణ ప్రజలకు తెలియజేస్తున్న హుజూరాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి మీద ఎన్ని కేషులు పెట్టినా బెదరకుండా తెలంగాణ ప్రజల పక్షాన నిలబడి కొట్లాడుతున్న శాసన సభ్యులు కౌశిక్ రెడ్డి మీద బహిరంగంగా దాడులు చేస్తామని ప్రకటించడం,కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌశిక్ రెడ్డి ని కించపరుస్తు మాట్లాడడం, అప్రజాస్వామికం అని ఈ సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ కేసులకు,బెదిరింపులకు తాము బయపడమని తెలంగాణ ప్రజల పక్షాన ఇచ్చిన ప్రతీ హామీ అమలయ్యేంత వరకు ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని,కౌశిక్ రెడ్డి మీద ఈగ వాలిన ఊరుకునేది



లేదని,మా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మీద తప్పుడు ప్రచారాలు,అసత్య ఆరోపణలు చేస్తున్న వారిపై చర్యలు తీస్కోవాలని,అలాగే ఇటీవలి కాలంలో బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ ఆర్ పై నిరాధారమైన ఆరోపణలు చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కూడా చర్యలు తీసుకోవాలని,కాంగ్రెస్ పార్టీ నాయకత్వం,నాయకులు తమ ఎమ్మెల్యే మీద చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని దహనం చేసి అనంతరం జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావులి ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది..అనంతరం,బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కే సీ ఆర్ హుజూరాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.. వీరితో పాటు జమ్మికుంట పట్టణ అధ్యక్షులు



టంగుటూరి రాజ్ కుమార్ ,జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్ ,మాజీ కౌన్సిలర్లు దయ్యాల శ్రీనివాస్,గాజుల భాస్కర్,బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు మొలుగు దిలీప్,పర్లపల్లి రమేశ్,భోగం వెంకటేష్,మద్ది సంపత్,రామడుగు రవీందర్ రావు,కొమ్ము నరేశ్, మహ్మద్ జానీ,మహ్మద్ జమీర్,కిషోర్, వార్డ్ అధ్యక్షులు,పార్టీ ముఖ్య శ్రేణులు,కార్యకర్తలు పాల్గొన్నారు..

## ముఖ్యమంత్రి పై అనుచిత వాఖ్యాలపై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు









**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జూలై 26**
జమ్మికుంట పట్టణ & మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిన్న హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు పాడి కౌశిక్ రెడ్డి పై చర్య తీసుకోవాలని జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ కి దరఖాస్తు ఇవ్వడం జరిగింది. అలాగే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేశిని కోటి %ఒ% సుంకరి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రుల ఫోన్ ట్రాప్ చేస్తున్నాడని క్యాబినెట్ మీటింగ్ జరగకుండా ఢిల్లీలో పంచాయతీ జరుగుతుందని ఆధారాలు లేని ఆరోపణలు అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మంత్రులను కాంగ్రెస్ పార్టీని బదనం చేస్తున్నాడని తన ఆరోపణలు ఎంత మాత్రం నిజం లేదు కౌశిక్ రెడ్డి పేపర్లలో టీవీలలో హైలెట్ కావడం కోసమే ఇలాంటి పదాలను వాడుతున్నాడని తెలంగాణ రాష్ట్రంలో 119 మంది శాసనసభ్యులు ఉన్న ఈ రాష్ట్రంలో పాడి కౌశిక్ రెడ్డి ఒక్కడే ఎంత చిల్లర మాటలు మాట్లాడుతున్నాడు 118 మంది శాసనసభ్యులందరు ఎంతో హుందాగా ఉంటున్నారు. కేవలం కౌశిక్ రెడ్డి ఒక్కడే ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడుతున్నాడు .ఎమ్మెల్యేగా గెలిచినప్పటినుండి ఈ ప్రాంతాన్ని పట్టించుకోకుండా కేవలం కేసీఆర్ కుటుంబానికి బానిసగా బతుకుతున్నాడని ఈ ప్రాంతంలో ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థి వోడితల ప్రణవ్ బాబు గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజల సమస్యలు పట్టించుకుంటూ ఇన్చార్జి మంత్రి కోటాలో వచ్చే నిధులను ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తుంటే గెలిసిన ఎమ్మెల్యే ఈ ప్రాంతాన్ని మరిచిపోయి కేవలం ఆర్భాటాలకు ప్రెస్సులు ఐలెట్ కావడం కోసం పేపర్లో రావడం కోసం పాకులాడుతున్నాడు ముఖ్యమంత్రి పైన & మంత్రుల పైన మా కాంగ్రెస్ పార్టీ పైన అనుచిత వాక్యాలు చేస్తే ఈ ప్రాంతంలో మేము తిరగనియ్యమని సందర్భంగా హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి . మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేశ్వరరావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరశురాం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట స్వప్న పొన్నగంటి మల్లయ్య. గూడెపు సారంగపాణి. మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న. ఎలగందుల స్వరూప శ్రీహరి. శ్రీపతి నరేష్ పిట్టల శ్వేత రమేష్. పొనగంటి సారంగం. కుతాడి రాజన్న. రవి కంటి రాజు. సీనియర్ కాంగ్రెస్కాంగ్రెస్ నాయకులు ముద్దమల్ల రవి మంద అశోక్ ఆడెపు కిరణ్ పాతకాల అనిల్ లింగారావు ఎండి సలీం పిడుగు భాగ్య లక్ష్మి యువజన కాంగ్రెస్ నాయకులు పంజాల అజయ్ . కమలాకర్ సుధాకర్ కోరపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి దొగ్గల భాస్కర్ అశోక్ శంకర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద చేసిన అనుచిత వ్యాఖ్యలను యువజన కాంగ్రెస్ పక్షాన తీవ్రంగా ఖండిచారు.

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జూలై 26**
ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూబీ కల్వకుంట్ల కుటుంబం దగ్గర మెప్పు పొందడం కోసం వాళ్ళ కళ్ళల్లో ఆనందాన్ని చూడడం కోసం కౌశిక్ రెడ్డి ఏది పడితే అది ఎలా పడితే అలా మాట్లాడుతున్నాడని అన్నారు. ఇక్కడి హుజురాబాద్ ప్రజలు గెలిపిస్తే, ప్రజలను గాలికి వదిలేసి కేసిఆర్ కి గన్మెన్ గా, కేటీఆర్ కి పిఎ గా, హరీష్ రావుకు డ్రైవర్ గా పనిచేస్తున్నాడని అన్నారు. మీలా ఫామ్ హౌస్ కు పరిమితమైన ముఖ్యమంత్రి కాదనీ, ప్రజా క్షేత్రంలో ప్రజల కోసం అహర్నిశలు ప్రజా సంక్షేమం కోసం పరితపిస్తున్నటువంటి వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీవితం




తెరిచిన పుస్తకం అని ప్రజలందరికీ తెలుసని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుండి నేటి వరకు విద్య మీద, వైద్యం మీద, వ్యవసాయం మీద, పరిశ్రమల మీద అనేక రంగాలలో నూతన ఒరవడిని సృష్టిస్తూన్నారనీ, తెలంగాణ రాష్ట్ర ప్రజా జీవితాలలో వెలుగులు నింపడం కోసం అనునిత్యం కృషి చేస్తున్నాడని తెలిపారు.
కౌశిక్ రెడ్డి నువ్వు ఎవరి మెప్పుకోసమైతే మాట్లాడుతున్నావో వారిది ఫోన్ టాపింగ్ చరిత్రనీ, బిఆర్ఎస్ పార్టీ వాళ్లు ఇవాళ దొంగే, దొంగ-దొంగ అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కౌశిక్ రెడ్డి ఇకనైన చిల్లర రాజకీయాలు మానకపోతే, రానున్న రోజుల్లో భౌతిక దాడులకు కూడా వెనకాడబోమని హెచ్చరించారు.

## హుజురాబాద్ ఏసీపీ మాధవి కుటుంబాన్ని పరామర్శించిన దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు





**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ జులై 26**
హుజురాబాద్ ఏసీపీ మాధవి భర్త పోలీస్ ట్రైనింగ్ సెంటర్ డీఏస్పీ జిధుల మహేష్ బాబు గారు ఇటీవల గుండెపోటుతో మరణించగా ఈ రోజు కరీంనగర్ లోని వారి నివాసం కు వెళ్లి మాధవి కుటుంబాన్ని మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సలీం, ఎండీ లాల్ యువజన కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి సందీప్ యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్వీ రాష్ట్రస్థాయి విద్యార్థి సదస్సులో పాల్గొన్న విద్యార్థులు




**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**
హైదరాబాద్ లో జరిగిన బీఆర్ఎస్వీ రాష్ట్రస్థాయి విద్యార్థి సదస్సుకు రామగుండం నియోజకవర్గం బిఆర్ఎస్వి రామగుండం కో-ఆర్డినేటర్ కొలుగూరి సాయికుమార్ (చింటు), విద్యార్థి నాయకులు బండి ప్రదీప్, హరికిల్ల కళ్యాణ్, బెక్కం రవితేజ, మధు, శశి, జశ్వంత్, ఉమేష్, రణధీర్, సాయి నరేందర్, శ్రవణ్ తరలి వెళ్లారు. ఈ సదస్సులో బనకచర్ల ద్వారా తెలంగాణ నీటి హక్కులను కొల్లగొట్టే కుట్రలను బీజేపీ, కాంగ్రెస్, టిడిపిలు వెంటనే ఆపాలని, అందుకోసం 8 మంది కాంగ్రెస్ ఎంపీలు, 8 మంది బీజేపీ ఎంపీలు పార్లమెంట్ లో కొట్లాడాలని, రాష్ట్రం నుండి ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు ప్రధానితో మాట్లాడి ఏపీ నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టును అడ్డుకోవాలని, అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్వహించి బనకచర్లను వ్యతిరేకిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని, ఏపీ అక్రమ నీళ్ల తరలింపుపై సుప్రీం కోర్టుకు వెళ్లి న్యాయ పోరాటం చేయాలని బిజేపీ, కాంగ్రెస్ పార్టీలను డిమాండ్ చేశారు.

## హెచ్ఎంఎస్ అధ్యక్షునిగా తిప్పారపు సారయ్య బాధ్యతల స్వీకరణ




**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**
హెచ్ఎంఎస్ యూనియన్ అధ్యక్షునిగా తిప్పారపు సారయ్య బాధ్యతలు స్వీకరించారు. శనివారం గోదావరిఖని హెచ్ఎంఎస్ కార్యాలయంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అన్ని ఏరియాల వైస్ ప్రెసిడెంట్, బ్రాంచ్ సెక్రటరీ, పిట్ కార్యదర్శులు, అనిల్ రెడ్డి, పల్లె క్రాంతి కుమార్, బ్రాంచ్ సెక్రటరీ, మధునయ్య, బండారి రాయలింగు, కొముర్రయ్య, పర్వత రాజి రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వర్షంలో కూడా ఆగని అన్నదాన సేవలు

- అన్నంకోసం ఎదుచూస్తున్న అన్నార్తులు
- ఇంత వర్షంలో కూడా మాగురించి అరటపడే దాతలు, అన్నదాన సేవకు వచ్చేవారు సల్లగా ఉండాలి అంటున్న అన్నార్తులు

**కరపత్రం ప్రతినిధి వేములవాడ జులై 26**
1555 రోజులుగా పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1555 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున హోరున కురుస్తున్న వర్షాన్ని కూడా లెక్కచేయక లక్ష్మీగణపతి, రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్న దాతలుగా పుట్టినరోజు సందర్భంగా లైశెట్టి సంతోష్ లావణ్య దంపతులు శాశ్వత దాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు






దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని, ఒక్క పూటైనా పేదలకు భోజనం అందించ డానికి సహకారం అందించాలనుకునే దాతలు ట్రస్టు సభ్యులను గాని 92469 39388 నంబరుకు గాని సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.నేటి అన్నదాన కార్యక్ర మంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, పసుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.